ప్రజాశక్తి

ఆదివారం 21 జనవరి 2024

5

బాధ్యతలు స్వీకరిస్తున్న విసి శ్రీనివాసరావు

జెఎన్‌టియు విసి బాధ్యతల స్వీకరణ

◆యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తా
◆నూతన విసి జివిఆర్.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు నూతన ఉపకులపతిగా ఆచార్య జివిఆర్.శ్రీనివాసరావు శనివారం ఉదయం వర్శిటీ పరిపాలనా భవనంలోని ఉపకులపతి ఛాంబర్ బాధ్యతలు స్వీకరించారు. యూనివర్సిటీ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు సమక్షంలో ఆయన బాధ్యతల చేపట్టారు. అంతకుముందు ఆయనకు వర్శిటీ పరిపాలన భవనం వద్ద రిజిస్ట్రార్ సి.శశిధర్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఎన్‌సిసి విద్యార్థుల గౌరవవందం సమర్పించారు. అక్కడే ఉన్న సరస్వతి విగ్రహానికి పూలమాల వేసి పరిపాలన భవనంలోకి కుటుంబ సభ్యులతో కలిసి నూతన విసి ప్రవేశించారు. తన కార్యాలయంలో వేద పండితులు ఆశీస్సులు తీసుకుని బాధ్యతలు చేపట్టారు.

యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తాం

జెఎన్‌టియు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతన విసి శ్రీనివాసరావు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం అనంతరం ఆయన మాట్లాడుతూ వర్శిటీ అభివద్ధికి ప్రతి ఉద్యోగి తోడ్పాటును అందించాలని కోరారు. రాబోవు కాలంలో యూనివర్సిటీని మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లడానికి తగిన కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.విజయ కుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, వర్శిటి డైరెక్టర్లు వి.సుమలత, ఇ.కేశవ రెడ్డి, కిరణ్మయి, సి.శోభాబిందు, పద్మ సువర్ణ, ఎ.సురేష్ బాబు, బి.ఈశ్వర్ రెడ్డి, ఎన్.విశాలి, విబి.చిత్ర, పి.సుజాత, జివి.సుబ్బారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వి.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణకాంతి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ బి.చంద్ర మోహన్ రెడ్డి, వర్శిటీ పిఆర్‌ఒ డాక్టర్ ఎం.రామ శేఖరరెడ్డితో పాటు వివిధ విభాగాల అధిపతులు లు, భోధన,బోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి సెట్ చేస్తున్నారా . ?

◆కొత్త అభ్యర్థులున్న చోట ముఖ్య నేతలతో మంతనాలు ◆బుజ్జగింపులతో సర్దుకునేరా.?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అధికార వైసిపి అభ్యర్థులను ప్రకటిస్తూపోతోంది. ఇందులో కొన్ని చోట్ల అసమ్మతులు, అలకలుంటున్నాయి. వీటిని చక్కెబెట్టేందుకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగానున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇప్పటికే హిందూపురంలో రెండు, మూడు పర్యాయాలు పర్యటనలు జరిపి నేతలు, కార్యకర్తలను కలుసుకుని అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. అవి ఎంత వరకు సఫలీకృతమయ్యాయన్నది ప్రశ్నార్థకంగానే ఉంది. తాజాగా ఆయన కదిరి నియోజకవర్గంలో శనివారం నాడు పర్యటించారు. కదిరిలో ఇటీవలనే వైసిపి నియోజకవర్గ సమన్వయకర్తగా మక్బుల్‌ను పార్టీ నియమించింది. రాజకీయాలకే కొత్త అయిన మక్బుల్ ఎన్నికలకు ముందు సమన్వయకర్తగా నియమించబడటంతో పార్టీలోని నాయకులకు, ఆయనకు మధ్య ఇంకా సత్సంబంధాల్లేవు. అంతా కొత్తగానే ఆయన ప్రయత్నాలు చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. నియోజకవర్గంలో క్షేత్రస్థాయి నాయకులకు, ఆయనకు మధ్య కూడా సరైన పరిచయాల్లేవన్న చర్చ పార్టీ వర్గాల్లో నడుస్తోంది. దీంతో ఆయన కార్యక్రమాలు చేపట్టాలంటే కొంత అయోమయం ఎదుర్కొనే పరిస్థితుల్లోనున్నారు. ముందు నుంచి ఉన్న సీనియర్ నాయకులు కూడా కొత్త అభ్యర్థి కావడంతో కొంత దూరంగానే ఉన్నారు. ఎందుకంటే ఈసారి మైనార్టీకి అవకాశమనడంతో ముందు నుంచి పార్టీలోనున్న మైనార్టీ నాయకులు కూడా పలువురు టిక్కెట్టు ఆశించిన వారిలోనున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగానున్న సిద్ధారెడ్డి కూడా మరోమారు అవకాశం కోసం ఎదురు చూసిన వారిలోనున్నారు. ఆయనకు ఈసారి చోటు లేదు. దీంతో ఆయన పూర్తిగా మౌనంగా ఉంటూ వస్తున్నారు. వీరందరినీ సమన్వయ పరిచేందుకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రయత్నిస్తున్నట్టు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అందులో భాగంగా శనివారం నాడు కదిరిలో మాజీ ఎమ్మెల్యే సిద్ధారెడ్డిని కలిసే ప్రయత్నం చేయగా ఆయన అందుబాటులో లేనట్టు సమాచారం. ఇక మాజీ నల్లమాడ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి షాకీర్, వైసిపి నాయకుడు ఇస్మాయిల్, సాదత్ అలీల ఇంటికెళ్లి కలిశారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయానికి అందరూ కలసికట్టుగా పనిచేయాలని కోరినట్టు తెలుస్తోంది. అయితే ఈ బుజ్జగింపులతో నేతలంతా ఏకతాటిపైకొచ్చి మక్బుల్‌కు ఏ మేరకు సహకరిస్తారన్నది

వైసిపి సీనియర్ నాయకులతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రశ్నార్థకంగా ఉంది. హిందూపురంలోనూ ఇదే రకమైన ప్రయత్నాలను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేశారు. గత వారంలోనే నాలుగు రోజులపాటు అక్కడే మకాం వేసి అందరినీ సమన్వయ పరిచే న్రపయత్నాలు చేసినా ఆశించిన ఫలితం లేదన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. ఇప్పుడు కదిరిలో ఏ మేరకు నేతల మధ్య సయోధ్యను ఆయన కుదర్చగలదన్నది చూడాల్సి ఉంది. ఇక కదిరి నుంచి టిడిపి అభ్యర్థిగా ఈసారి కూడా కందికుంట వెంకట ప్రసాద్ అభ్యర్థిగా ఉంటారన్న ప్రచారం నడుస్తోంది. ఆ పార్టీలో కూడా మాజీ ఎమ్మెల్యే చాంద్‌బాషాకు, కందికుంటకు మధ్య అంతటి సఖ్యత లేనప్పటికీ కందికుంటకు పార్టీలోనూ, ప్రజల్లో కొంత వరకు పట్టుంది. దీంతో ఆయన కొంత వరకు నెట్టుకొచ్చేందుకదు అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

పెద్దిరెడ్డి అలా... సిద్ధారెడ్డి ఇలా..!

కదిరి టౌన్ : కదిరి నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్ధారెడ్డిని కాదని ఆ పార్టీ అధిష్టానం ఈ సారి కొత్త వ్యక్తిని బరిలోకి దింపుతోంది. అయితే సమన్వయకర్త మార్పు విషయాన్ని తనతో సంప్రదించకుండా ఏకపక్షంగా మంత్రి పెద్దిరెడ్డి మాటతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మార్చారన్న కోసం సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్ధారెడ్డిలో ఉన్నట్లు ఆయన మద్దతుదారులు చర్చించుకుంటున్నారు. గతంలోనూ ఈ విషయంపై పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి వ్యతిరేకంగా కొందరులు ఆరోపణలు చేశారు. నూతన సమన్వయ కర్తకు సహకరించే ప్రసక్తే లేదంటూ సమావేశం పెట్టి మరీ చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో కదిరి నియోజకవర్గం బాధ్యతను చూస్తున్న పెద్దిరెడ్డి కొత్త అభ్యర్థి గెలుపుకోసం తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. నాయకులను కలిసే నిమిత్తం ఆయన శనివారం కదిరికి విచ్చేశారు. ఆయనతో కలవడం ఇష్టంలేని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులో లేకుండా పోయారు. ఎమ్మెల్యేను కలవాలని ప్రయత్నించినా పెద్దిరెడ్డికి అది సాధ్యపడలేదు. ఎమ్మెల్యే మద్దతుదారుల నుంచి స్పందన లేకపోవడంతో మంత్రి నిర్వహిస్తున్న కార్యక్రమాలకు స్పందన లభించనట్టు తెలుస్తోంది. ఎలాగైనా వచ్చే ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్న వైసిపి అధిస్టానంకు అసంతృప్తుల బెడద కంటిమీద కునుకు రానీయకుండా చేస్తోందనే చెప్పాలి. అసమ్మతి నాయకులు ఏకతాటిపైకి రాకుంటే పరిస్థితి ఏమిటనే సందేహాలను ఆ పార్టీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి.

ఇటీవల కదిరి నూతన సమన్వయకర్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జనం లేక ఖాళీగా ఉన్నకూర్చీలు

అసమ్మతి నేతల ఇళ్ల వద్దకు మంత్రి పెద్దిరెడ్డి

ఎస్ఎండి ఇస్మాయిల్‌కు ఎమ్మెల్సీ ఆఫర్ ..?

కదిరి అర్బన్ : కదిరి నియోజకవర్గంలో వైసిపి టికెట్టు ఆశించి భంగపడిన అసమ్మతి నేతల ఇళ్ల వద్దకు ఆ పార్టీ రాయలసీమ ఇన్‌ఛార్జి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెళు _న్నారు. శనివారం నాడు పలువురు ఇళ్ల వద్దకు వెళ్లి వారితో మాట్లాడారు. వైసీపీ మాజీ సమన్వయకర్త ఎస్ఎండి.ఇస్మాయిల్, వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు కడపల మోహన్ రెడ్డి తదితరల ఇళ్ల వద్దకు వెళ్లి మంతనాలు చేశారు. మరోసారి వైసిపి అధికారంలోకి వచ్చేందుకు అందరూ సహకరించాలని కోరారు. కొందరు నాయకులు తాము ఇన్నాళ్ల పాటు పార్టీ కోసం పని చేసినా తగిన గుర్తింపు ఇవ్వలేదని మంత్రి ఎదుట కొందరు నాయకులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మాజీ సమన్వయకర్త ఎస్ఎండి.ఇస్మాయిల్‌కు ఎమ్మెల్సీ ఇచ్చేలా ముఖ్యమంత్రితో మాట్లాడతామని పెద్దిరెడ్డి హామీ ఇచ్చినట్లు సమాచారం. ఇలా అందరు అసమ్మతి నాయకులను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఆయన ప్రయత్నాలు చేశారు. మంత్రి పెద్దిరెడ్డి మాటలను ఏమేర గౌరవించి అసమ్మతి నాయకులు కలిసి పని చేస్తారన్నది వేచి చూడాల్సి ఉంది. మంత్రి వెంట కదిరి ఇన్‌ఛార్జి మక్బుల్ అహ్మద్, సిఇసి సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నల్లచెరువు జడ్పిటిసి విశ్వనాథ్ రెడ్డితో పాటు పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

సోమందేపల్లిలో భారీవృక్షం నరికివేత

అధికారులకు స్థానికుల ఫిర్యాదు

ప్రజాశక్తి-సోమందేపల్లి

నరికివేసిన మహావృక్షం

మండల కేంద్రంలోని ఎన్‌హెచ్ జాతీయ రహదారి వాల్మీకి సర్కిల్ గ్రామ నడిబొడ్డున ఉన్న ఒక మహా వృక్షాన్ని శనివారం నాడు పంచాయతీ సిబ్బంది నరికి వేయించారు. దీనిపై పెద్ద ఎత్తున గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. చెట్టును నరికేస్తుండగా కొందరు పంచాయతీ అధికారులు, అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకునే లోపు చెట్టును నరికేశారు. అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి స్థానికులతో మాట్లాడారు. చెట్టును నరికివేయించేప్పుడు అక్కడున్న పంచాయతీ కార్మికునితో మాట్లాడారు. పంచాయతీ అధికారుల సూచన మేరకే తాను చెట్టును తొలగించినట్లు కార్మికుడు తెలియజేశారు. చెట్టు వెనుక ఉన్న ఇంటి యజమానితో పోలీసులతో మాట్లాడారు. చెట్టును నరుకుతుంటే ఎందుకు సమాచారం ఇవ్వలేదన్నారు. పంచాయతీ అధికారులే చెట్టును తొలగిస్తుండడంతో తాను ఫిర్యాదు చేయలేదన్నారు. అనంతరం అటవీ శాఖ అధికారులు నరికివేసిన చెట్టు విభాగాలు, పంచాయతీ కార్మికుడు మూర్తిని పెనుకొండ అటవీశాఖ కార్యాలయానికి తీసుకెళ్లారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారులు తెలియజేశారు. గత 15 రోజుల క్రితం ఈ మహావక్షానికి ఉన్న కొమ్మను నరికి వేశారు.. అప్పుడే వారిపై చర్యలు తీసుకుని ఉంటే ఇప్పుడు చెట్టు మొత్తం నరికివేసే పరిస్థితి వచ్చేది కాదని స్థానికులు తెలిపారు.

సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ పోరాటం

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాటాన్ని ఆపబోమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ పేర్కొన్నారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. 40వ రోజు సమ్మెలో భాగంగా పట్టణంలోని సద్భవన్ సర్కిల్‌లో అంగన్వాడీలు సమ్మె చేపట్టారు. ఈ సమ్మెలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీలతో చర్చలు జరిపి సమ్మెను ప్రభుత్వం సామరస్యంగా పరిష్కరించాల్సింది పోయి, బెదిరింపులకు దిగడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం జూలై నెలలో పెంచుతామన్న వేతనాలు ఎంత ఇస్తారో చెప్పి జీవో ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సిఎం జగన్ వైఫల్యానికి అంగన్వాడీల సమ్మె నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెపై అనేక బెదిరింపులకు పాల్పడిన అంగన్వాడీల సమ్మె 40 వ రోజుకు కొనసాగుతోందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారి లక్ష మంది మహిళా కార్మికులు 40 రోజులుగా సమ్మె చేయడం చాలా బాధాకరమన్నారు. నవరత్నాల ద్వారా వేల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వానికి అంగన్వాడీలకి ఇచ్చిన హామీ ఎందుకు కనబడడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని లేకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్‌పి శ్రీనివాసులు, నాయకులు సాంబ శివ, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి లావణ్య, నాయకులు శిరీషా, శైలజ, నామ్మ, వరలక్ష్మితో పాటు అంగన్వాడీలు పాల్గొన్నారు.

సమ్మెలో భాగంగా మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

గడప గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న శాంతమ్మ, దీపిక

కొట్నూరులో గడపగడపకూ మనప్రభుత్వం

పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, దీపిక

ప్రజాశక్తి-హిందూపురం

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం పట్టణంలోని కొట్నూరు బిసి కాలనీలో శనివారం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజతో కలిసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా శాంతమ్మ, దీపిక మాట్లాడుతు గత ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి పట్టణ అభివృద్ధిని పూర్తిగ విస్మరించారన్నారు. వైసిపిని వచ్చే ఎన్నికల్లో ఆదరిస్తే హిందూపురాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ రాచపల్లి మహేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్లు షాజియా, రామచంద్ర, టౌన్ బి బ్లాక్ కన్వీనర్ బెల్లం నరేష్, వార్డు ఇన్‌చార్జులు దాదు, నాయకులు రాచపల్లి వేణుగోపాల్ రెడ్డి, మహిళ నాయకురాలు నాగమణి, రవీంద్రారెడ్డి, వివేకానంద రెడ్డి, ఆనంద్ రెడ్డి, ముజీబ్, జబీ, కృష్ణారెడ్డి, బేల్దారి శీన, గంగాధర్, మూర్తి, చంద్ర, నరేష్, సుహేల్, జగన్, నరేష్, నబి రసూల్‌తో పాల్గొన్నారు.

న్యాయవాదుల ఆధ్వర్యంలో..

ఉచిత గుండె వైద్యశిబిరం

ప్రజాశక్తి-కదిరి టౌన్

కదిరి పట్టణంలోని కోర్ట్ సమీపంలో కదిరి న్యాయవాదులు సంఘం అధ్యక్షులు లింగాల లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నాడు నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. అనంతపురానికి చెందిన మార్క్ సూపర్ స్పెషల్టీ ఆసుపత్రి సహకారంతో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి, జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ ముఖ్య అతితులుగా హాజరై ప్రారంభించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిషిత హాస్పిటల్, రేణుక హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ సివి.మదన్‌కుమార్, గుండె వైద్య నిపుణులు అమర్ మహేష్, డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ రేణుకా, కదిరి డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. పది మందికి గుండె సంబంధిత సమస్యలను గుర్తించి వారిని ఆసుపత్రికి పంపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లోకేశ్వర్‌రెడ్డి, గురలింగ స్వామి, ప్రసాద్ రెడ్డి, సుబ్బరాజు గుప్తా, ఎ.కష్ణమూర్తి, నాగేంద్ర రెడ్డి, చౌడప్ప, పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

మల్బరీ రైతులను పట్టించుకోని ప్రభుత్వం

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్ర వ్యాప్తంగా మల్బరీ రైతులను రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే జగనన్న ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విమర్శించారు. పట్టు రైతులు, రీలర్లకు ప్రభుత్వ విడుదల చేయాల్సిన ఇన్సెంటివ్ (పట్టు ప్రోత్సహకం)ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆందోళన శనివారం 4వ రోజుకు చేరింది. ఈ ఆందోళనకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, టిడిపి తరపున మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు హాజరై మద్దతు తెలిపారు. పట్టుగూళ్ల మార్కెట్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. అక్కడి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి కార్యలయం ముందు ఆందోళన చేసి, తహశీల్దార్‌కు వినతిని ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంతియాజ్, గుండుమల తిప్పేస్వామి, పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకట్రామిరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పట్టు రైతులు, రీలర్లకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సహకం నిలపేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.66 కోట్ల వరకు రైతులు, రీలర్లకు ప్రోత్సహాకాలు

మల్బరీ రైతుల ఆందోళనకు మద్దతు తెలుపుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతీయాజ్, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఒక్క హిందూపురం మార్కెట్‌కు సంబంధించి రూ.17కోట్లు రైతులకు, రూ.3కోట్లు రీలర్లకు రావాల్సి ఉందన్నారు. తక్షణం వీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బేవినహళ్లి ఆనంద్, సిఐటియు జిల్లా అద్యక్షులు జెడ్‌పి శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాచపల్లి సిద్ధారెడ్డి, చైతన్య గంగిరెడ్డి, జయరామిరెడ్డి, రీలర్ల సంఘం అధ్యక్షులు ఖలీల్ భాషా, కార్యదర్శి ముస్తఫా, అన్సార్, పట్టు రైతు సంఘం నాయకులు మడకశిర సోమ్‌కుమార్, హనుమంత రెడ్డి, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, సిపిఐ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, సిఐటియు జిల్లా నాయకులు సాంబ శివ పట్టు రైతులు, రీలర్లు పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా ఓటర్ల తుది జాబితా

జిల్లా పరిశీలకులు మురళీధర్ రెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలో ఓటర్ల తుది జాబితాను ఎలాంటి తప్పుల్లేకుండా పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు డి.మురళీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం నాడు పుట్టపర్తి కలెక్టరేట్లో అధికారులతో తుది జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 22న తుది జాబితా పూర్తికానున్న నేపథ్యంలో సమావేశంలో అధికారులతో దీనిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్‌ఒ కొండయ్య, పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ, ధర్మవరం ఆర్డీవో రమేష్ రెడ్డి, ఈఆర్‌ఒ మైముద్దీన్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాలు ఓటర్ల వివరాలు తదితర అంశాలపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలపై వివరించారు. జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. పట్టణ స్థాయిలో 367, గ్రామస్థాయిలో 1174 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి సగటున 891 మంది ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 13,91,628 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో మహిళలు 6,97,119 మంది, పురుషులు 6,94,445 మంది ఉన్నారన్నారు. 63 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారని తెలిపారు. ఈ లెక్కలు 2011 జనాభా లెక్కల ప్రకారం ఉన్నాయన్నారు. జిల్లా పరిశీలకులు మాట్లాడుతూ తుది జాబితా తయారు చేయడం పట్ల తీసుకున్న చర్యలు సంతప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఎన్నికల అనుమతి వచ్చిన తర్వాత గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకులు మురళీధర్ రెడ్డి

సమస్యలు పరిష్కరిస్తేనే సమ్మె విరమణ

పెనుకొండలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయానికి తాళం

ప్రజాశక్తి-పెనుకొండ

సమ్మెలో భాగంగా 40వ రోజైన శనివారం అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీలు మాట్లాడుతూ సిడిపిఒ శాంతలక్ష్మి రెండేళ్ల నుంచి అంగన్వాడీ వర్కర్లను రక రకాలుగా వేధింపులకు గురిచేస్తున్నారు. మూడు రోజుల నుంచి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ వర్కర్స్‌కు అర్ధరాత్రి ఫోన్స్, మెసేజ్‌లు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సిడిపిఒని వెంటనే సస్పెండ్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. సిడిపిఒ అంగన్వాడీ వర్కర్స్‌పై వేధింపులు ఆపాలని లేనిపక్షంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెడపల్లి బాబా, యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు జయమ్మ, బావమ్మ, సెక్టార్ లీడర్లు పార్వతమ్మ, వరలక్ష్మి, సావిత్రమ్మ, అనిత లక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

కదిరి అర్బన్ : అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు మాబున్నీసా అధ్యక్షతన సిఐటియు నాయకులు నరసింహులు ఆధ్వర్యంలో సమ్మెను కొనసాగించారు. వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే సిఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

గాండ్లపెంట : అంగన్వాడీలు శిబిరంలో కూర్చొని సమ్మెను కొనసాగించారు. మండల యూనియన్ అధ్యక్షురాలు లక్ష్మీదేవి, భారతి, సుజాత మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే వరకూ ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : సమ్మెలో భాగంగా అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.ఆదినారాయణ, అయూబ్‌ఖాన్ మాట్లాడుతూ అంగన్వాడీలు 40 రోజులుగా సమ్మె చేస్తుంటే వారి సమస్యలను పరిష్కరించకపోగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. వారి డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని కోరారు.

ఓబులదేవరచెరువు : సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ సిబ్బంది మండల పరిధిలోని మహమ్మదాబాద్ క్రాస్ వద్ద ఉన్న ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట హిందూపురం-కదిరి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు వి.రమణ, కుళ్లాయప్ప, శ్రీరాములు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేంత వరకూ పోరాటం ఆగదని, పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రంగమ్మ, మణిమాల, కిష్టమ్మ, ఆదిలక్ష్మి, కమలమ్మ, వరలక్ష్మి, అరుణమ్మ, ఆశీర్వాదమ్మ, అనసూయ, సుకన్య, సుజాత, విమలమ్మ పాల్గొన్నారు.

పెనుకొండలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయానికి తాళం వేసి నిరసన

నంబులపూలకుంట : స్థానిక బస్టాండ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు సమ్మెను కొనసాగించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీలను ఎస్మా పరిధిలోకి తీసుకొచ్చి బెదిరించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

లేపాక్షి : లేపాక్షిలో అంగన్వాడీలు సమ్మెను కొనసాగించారు. శిబిరాన్ని సిపిఎం జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్ సందర్శించి అంగన్వాడీలకు భరోసా ఇచ్చారు. ఎవరూ అధైర్యం పడొద్దు.. సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె విరమించే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ, నాయకులు నరసింహప్ప, ప్రవీణ్‌కుమార్, ధనమ్మ పాల్గొన్నారు.

ముదిగుబ్బ : సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో అంగన్వాడీలు సమ్మెను కొనసాగించారు. ప్రాజెక్ట్ అధ్యక్షురాలు రజియా, అంగన్వాడీ కార్యకర్తలు సత్య, ఇందుమతి, సుగుణ, నాగరత్న, సరస్వతి, శివమ్మ, శ్రీదేవి, సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సిఐటియు నాయకులు బాబు, వెంకటేశు, పోతలయ్య పాల్గొన్నారు.

చిలమత్తూరు : సమ్మెలో భాగంగా అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రచీరలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటేష్, లక్ష్మీనారాయణ, నాయకురాళ్లు శోభమ్మ, శారద, రామ తులసి, ఈశ్వరమ్మ, జయమ్మ, పద్మక్క, మాలీనా పాల్గొన్నారు.

చిలమత్తూరులో ఎర్ర రంగు చీరలు ధరించి నిరసన

లేపాక్షిలో శిబిరంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

నేరాలు ఘోరాలు

వివాహేతర సంబంధమే హత్యకు కారణం

ప్రజాశక్తి-ముదిగుబ్బ

వివరాలు వెల్లడిస్తున్న సిఐ యతీంద్ర

మండల పరిధిలోని దొరిగల్లు అటవీ ప్రాంతంలో ఇటీవల జరిగిన లక్ష్మీదేవి(53) హత్య కేసులో నిందితుడిని రాళ్ల అనంతపురం క్రాస్ సమీపంలో అరెస్ట్ చేసినట్లు సిఐ యతీంద్ర తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం సిఐ హత్య కేసు వివరాలు వెల్లడించారు. అనంతపురం నగరంలోని రామ్ నగర్‌కు చెందిన లక్ష్మీదేవి వడ్డీ వ్యాపారం, చీటీలు నడుపుతుండేది. అనంతపురానికి చెందిన ఆదినారాయణతో రెండేళ్ల నుంచి వివాహేతర సంబంధం కొనసాగిస్తుం డగా అతడు రూ. 5 లక్షల నగదు, బంగారం, వగైరా సాయం చేశాడు. ఇంతలో లక్ష్మీదేవి అనంతపురంలోని పాతూరుకి చెందిన మకో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయం తెలిసి ఆదినారాయణ తానిచ్చిన డబ్బు ఇవ్వాలని కోరగా సదరు వ్యక్తితో కలిసి బెదిరించింది. దీంతో ఆదినారాయణ పథకం ప్రకారం ఆమెకు మాయమాటలు చెప్పి దొరిగల్లు అటవీ ప్రాంతం తీసుకెళ్లాడు. ఇద్దరూ మద్యం తాగిన తర్వాత లక్ష్మిదేవి గొంతును చీరతో బిగించి హత్య చేశాడు. కుమార్తె నందిని లక్ష్మీదేవికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో ఆదినారాయణకు ఫోన్ చేయగా జరిగిన విషయాన్ని వివరించాడు. దీంతో నందిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆదినారాయణను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు. ఈ కేసులో ముదిగుబ్బ ఎస్ఐ వంశీకృష్ణ, పోలీస్ సిబ్బందిని సిఐ అభినందించారు.

ఒంటరి జీవితం భరించలేక ఆత్మహత్య

సుబ్రమణ్యం(ఫైల్‌ఫొటో)

ధర్మవరం టౌన్ : ఒంటరి జీవితం భరించలేక తీవ్ర మనస్థాపానికి గురైన ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం పట్టణంలోని రాంనగర్‌లో చోటు చేసుకుంది. టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. సుబ్రమణ్యం(20) తల్లిదండ్రులు రామాంజినేయులు, రత్న మ్మ మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మతిచెందారు. అప్పటి నుంచి సుబ్రమణ్యం తన అన్న దామోదర్ వద్ద ఉంటుండేవాడు. ఆ తర్వాత దామోదర్ కూడా అప్పుల బాధతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసు కున్నాడు. దీంతో ఒంటరి జీవితం భరించలేక తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

అనారోగ్యంతో..

గోరంట్ల రూరల్ : మండల పరిధిలోని పాలసముద్రం గ్రామంలో ఎస్.నరసింహులు(34) ఇంట్లో పైకప్పునకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య వరలక్ష్మి తెలిపారు. నార్సిం పల్లి గ్రామానికి చెందిన ఎస్.నరసింహులు తల్లి వెంకట లక్ష్మమ్మ, భార్యా పిల్లలతో కలిసి రెండేళ్లుగా పాలసముద్రం గ్రామంలో అద్దె ఇంట్లో వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. రెండుసార్లు రోడ్డు ప్రమాదం జరిగి అనారోగ్యంతో బాధపడుతుండేవాడు. ఉదయం తల్లి, భార్య పిల్లలు ఇంటి బయట ఉండగా ఉరి వేసుకుని మృతి చెందాడని బోరున విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

బత్తలపల్లి : మండల పరిధిలోని రామాపురం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఉద్యోగి శ్యామ్ శుక్రవారం ఊజి మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. డి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన శ్యామ్ ఉద్యోగం నేపథ్యంలో మకాం రామాపురంలో మార్చాడు. మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్తున్నట్లు తెలిపి గ్రామ సమీపంలోని చిత్రావతి నదిలోకి వెళ్లి ఊజి మాత్రలు మింగి భార్యకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. దీంతో ఆమె అక్కడికి చేరుకుని అపస్మారకస్థితిలో పడి ఉన్న శ్యామ్‌ను స్థానికుల సాయంతో ఆర్డీటి ఆసుపత్రికి, అక్కడి నుంచి అనంతపురం తరలించారు. పోలీసులకు సమాచారం అందలేదని తెలిసింది.

మట్కా బీటర్ల అరెస్ట్

గుడిబండ : మండల పరిధిలోని చిగతూర్పి గ్రామ సమీపంలోని అమరాపురం రోడ్డులో ఇద్దరు బీటర్లు మట్కా పట్టీలు రాస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి అరెస్టు చేసినట్లు ఎస్ఐ మునిప్రతాప్ తెలిపారు. వారి నుంచి రూ. 12400 నగదు, సెల్‌ఫోన్, మట్కా పట్టీలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐతో పాటు కానిస్టేబుల్ రఫిక్‌బాషా ఉన్నారు.

బిసిలకు పెద్దపీట వేసింది టిడిపినే : పల్లె

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

బైక్ ర్యాలీలో పాల్గొన్న పల్లె రఘునాథ్ రెడ్డి

టిడిపి హయాంలో బిసిలకు పెద్ద పీట వేసి చంద్రబాబు రాజకీయ ప్రాధాన్యత కల్పించారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని హనుమాన్ సర్కిల్‌లో శనివారం పల్లె జయహో బిసి బైక్ ర్యాలీని ప్రారంభించారు. స్వయంగా బైక్ నడుపుతూ నాయకులు, కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ర్యాలీ మండల పరిధిలోని వెంగళమ్మచెరువు, చెర్లోపల్లి, బొంతలపల్లి, గంగిరెడ్డిపల్లి, పెడపల్లి, కోట్లపల్లి, నిడిమామిడి, జగరాజుపల్లి, కప్పలబండ మీదుగా సాగి సాయంత్రం పుట్టపర్తికి చేరుకుంది. అనంతరం టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో పల్లెతో పాటు, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితరులు మాట్లాడారు. 193 చెరువులకు నీళ్ల ఇస్తామని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మరోసారి ప్రజలను మోసం చేయడానికి పాదయాత్ర చేపట్టారని విమర్శించారు. వైసిపి పాలనలో ప్రజలు విసిగిపోయారని, వారి అరాచకాలు, దౌర్జన్యాలకు చరమ గీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. సిఎం జగన్ బిసిల ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారన్నా రు. కార్యక్రమంలో నాయకులు అంబికా లక్ష్మీనారాయణ, కుంటిమద్ది రంగయ్య, జనసేన నాయకుడు పత్తి చంద్రశేఖర్, మహమ్మద్ రఫీ, సామకోటి ఆదినారాయణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు వైసిపితోనే సాధ్యం : మంత్రి

ప్రజాశక్తి-పరిగి

ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీ చరణ్

సంక్షేమ పథకాల అమలు వైసిపితోనే సాధ్యమని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ తెలిపారు. మండల పరిధిలోని బీచిగానిపల్లి పంచాయతీ గొల్లపల్లి నుంచి శనివారం మంత్రి ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పైడేటి వద్ద ఆమె విలేకరులతో మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారన్నారు. గత ఎన్నికల్లో భంగపడ్డ చంద్రబాబు ఈసారి దొంగ హామీలతో ప్రజల్లోకి వస్తున్నారని, వారి హామీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. నియోజకవర్గ ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు మరువలేనివన్నారు. 2024 ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. పాత్రగానిపల్లి గ్రామానికి సరైన రోడ్డు లేదని గ్రామస్తులు తెలుపగా తాను గెలిచిన వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపడతానని హామీ ఇచ్చారు. కాగా సర్పంచి బాలాజీ వర్గం దూరంగా ఉండటంతో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభమైంది. పైడేటి గ్రామం నుంచి వైసీపీ శ్రేణులు భారీగా పాల్గొనడంతో ధనాపురం గ్రామం వరకూ సాగింది. కార్యక్రమంలో ఎంపిపి సవితప్రభాకర్, కన్వీనర్ నరసింహమూర్తి, సర్పంచులు లక్ష్మన్న, గంగాదేవి, నీరుగంటి ప్రభాకర్, నరసింహారెడ్డి, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తికి స్పందన

ప్రజాశక్తి-హిందూపురం

చెత్తను తొలగించాలని సూచిస్తున్న కమిషనర్

పురపాలక సంఘం వ్యాప్తంగా పారిశుధ్యం నిర్వహణలో శానిటరీ ఇన్స్పెక్టర్, మేస్త్రీలు, శానిటేషన్ సెక్రటరీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. పట్టణంలో 'అధ్వానంగా పారిశుధ్యం'.. పట్టించుకోని అధికారులు శీర్షికతో ప్రజాశక్తిలో శనివారం ప్రత్యేక కథనం ప్రచురితమైంది. స్పందించిన కమిషనర్ ఉదయం పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించి అస్తవ్యస్తంగా ఉన్నా పారిశుధ్యాన్ని చూసి సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్తను చెత్త బండికి అందించాలని, రోడ్డుపై వేస్తే చర్యలు తీసుకుంటామని షాపు నిర్వాహకులను హెచ్చరించారు. అనంతరం పారిశుధ్య విభాగం అధికారులతో కమిషనర్ తన ఛాంబర్‌లో పారిశుధ్యంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలో పారిశుధ్యం లోపిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ వసూళ్లను పూర్తి చేయాలన్నారు. సమావేశంలో పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, వైసిపి శ్రేణులు

నియోజకవర్గంలోని 193 చెరువులను నీటితో నింపి రైతుల కళ్లలో ఆనందం చూడడమే లక్ష్యమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే చేపట్టిన 'వైఎస్‌ఆర్ విజయసంకల్ప రైతు యాత్ర' రెండో రోజైన శనివారం పాదయాత్ర కురుమాల, కుసుమవారిపల్లి, దిగువపల్లి, గాజుకుం ట్లపల్లి, నారప్పగారిపల్లి, నల్లగుంట్లపల్లి, బోగానిపల్లి, బసప్పగారిపల్లి మీదుగా 15 కి.మీ. కొనసాగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవ రాయలు కాలం నాటి చెరువులు, కాలువల పునర్నిర్మాణం చేపట్టి హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా సాగు, తాగునీరు అందించడం, రైతుల కష్టనష్టాలు తెలుసుకోవడమే యాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి హంగులు, ఆర్భాటాలు తప్ప నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి పర్వీన్‌బాను, జడ్పిటిసి కుర్లి దామోదర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ రాజునాయుడు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీనివాసు లు, వైసిపి నాయకులు లక్ష్మిరెడ్డి, షామీర్‌బాషా, రఫిక్, మజీద్, భాస్కర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-హిందూపురం

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి కంపల్లె శైలజ

కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న చట్టాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. స్థానిక ఆటోనగర్‌లో శనివారం కార్మిక చట్టాలపై జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. అతి తక్కువ ప్రీమియంతో కార్మికుల కోసం అనేక బీమాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ బీమా చేసుకోవాలన్నారు. వాహన దారులు విధిగా లైసెన్సు పొందాలన్నారు. 14 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవద్దని సూచించారు. నిరుపేదలకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని తెలిపారు. పలువురు ఎడిజె దృష్టికి సమస్యలు తీసుకురాగా సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎపిపి ఇందాద్, ఎజిపి శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాది సుదర్శన్, ఎస్సై కళావతి, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు, ఆటోనగర్ యూనియన్ ప్రతినిధులు అబ్దుల్ హసీబ్, హఫీజ్ లోక్ అదాలత్ సిబ్బంది శారద పాల్గొన్నారు.

పకడ్బందీగా కులగణన సర్వే : తహశీల్దార్

ప్రజాశక్తి-బత్తలపల్లి

కులగణన సర్వేను పకడ్బందీగా, తప్పిదాలకు తావులేకుండా చేపట్టాలని తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపిడిఒ సాయిమనోహర్ ఆదేశించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న కుల గణన సర్వే తీరును శనివారం వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ క్లస్టర్ వారీగా మ్యాపింగ్ చేసిన వాలంటీర్లు, గ్రామ కార్యదర్శులు ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో విఆర్‌ఎలు నరసింహులు, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీమణి సుప్రియ ఆర్థికసాయం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పలువురికి శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి స్వగృహంలో సతీమణి సుప్రియ రూ. 1,40,000 అందజేశారు. పట్టణంలోని రాజేంద్రనగర్ లోని వరాల వరసిద్ధి వినాయక దేవస్థానం నిర్మాణానికి రూ. 50 వేలు, వైయస్సార్ కాలనీలోని అయ్యప్ప స్వామి భజన మందిరం ప్రహరీకి రూ. 50వేలు, తిక్కస్వామి నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న కేదారేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి రూ. 40వేలు, ఇటీవల మృతిచెందిన పోతుకుంట గ్రామానికి చెందిన రామ్మోహన్ భార్య సులోచనకు రూ. 20వేలు అందజేశారు.

రహదారి నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

ఆర్టీసీ డ్రైవర్లు రహదారి భద్రతా నియమాలు పాటించి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానం చేర్చాలని జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ సూచించారు. ఆయన శనివారం తన కార్యాలయంలో జిల్లాలోని డిపో మేనేజర్లు, ట్రాఫిక్, గ్యారేజీ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వారి సమస్యలపై డిపోల వారీగా సమీక్షించారు. జిల్లాలోని అన్ని డిపోల్లో రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించి, తగిన అవగాహన కల్పించాలని ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిపిటిఒ మధుసూదన్

కొత్తచెరువులో నేడు బిసి సదస్సు

ప్రజాశక్తి-కొత్తచెరువు

స్థానిక శ్రీవిద్య కళాశాలలో ఆదివారం నిర్వహిస్తున్న బిసి సదస్సును జయప్రదం చేయాలని టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు కోరారు. సదస్సుకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ముందుగా నారేపల్లి గ్రామం నుంచి మండలంలోని పలు గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహిస్తారన్నారు. ర్యాలీ, సదస్సులో టిడిపి నాయకులు, కార్యకర్తలు, బిసిలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

23న కిసాన్ మేళా

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఈ నెల 23వ తేదీ అనంతపురం జిల్లాలోని రేకులకుంట వ్యవసాయ పరిశోధన స్థానంలో జోనల్ స్థాయి కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రధాన శాస్త్రవేత్త సంపత్‌కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కిసాన్ మేళాలో భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ, హైదరాబాద్ వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు పాల్గొంటారన్నారు. వ్యవసాయంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన రొబోట్, డ్రోన్స్, వ్యవసాయ యాంత్రీకరణ, ప్రభుత్వ, ప్రయివేట్ విత్తన, పురుగు మందులు, ఎరువులు, టిష్యూకల్చర్ మొక్కలు, జీవన ఎరువుల కంపెనీలు స్టాల్స్ ఏర్పాటు చేస్తారన్నారు. అనంతపురం, కర్నూలు, నంద్యాల, శ్రీసత్యసాయి జిల్లాల ఏరువాక కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొంటారన్నారు.

వారపు సంత, జంతువధశాల వేలంపాట

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం కమిషనర్ బండి శేషన్న ఆధ్వర్యంలో అధికారులు వారపు సంత, జంతువధశాలకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ వేలంలో పాల్గొనే వారు మున్సిపాలిటీకి ఎటువంటి బకాయిలు ఉండరాదని, రూ. 40 లక్షల డిపాజిట్‌తో పాటు సాల్వెన్సీ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. వారపుసంతను రూ. 60.5 లక్షలకు, జంతువధశాలను రూ. 1.15 లక్షలకు దక్కించుకున్నారు. వేలం పాటలో అసిస్టెంట్ కమిషనర్ మాధుసూదన్‌రెడ్డి, ఆర్ఒ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

శివారు కాలనీల్లో సమస్యలపై కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణ శివారు కాలనీల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం టిడిపి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ, ఎల్-3 కాలనీల్లో ప్రయివేటు వ్యక్తులు కొళాయి కనెక్షన్‌కు రూ. 5వేల చొప్పున వసూలు చేస్తున్నారని, ఇవ్వకుంటే కనెక్షన్ కట్ చేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. ఆయా కాలనీల్లో తాగునీటి సరఫరాలో ప్రయివేటు వ్యక్తుల జోక్యాన్ని అడ్డుకోవడంతో పాటు డబ్బులు వసూలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. తాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులను వెంటనే నిర్మించి పైపులైన్లు వేయాలన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో నాయకులు ఫణికుమార్, పరిశే సుధాకర్, పురుషోత్తంగౌడ్, నాగూర్ హుస్సేన్, మాధవరెడ్డి, కేశగాళ్ల శీన, మారుతిస్వామి, గోసల శ్రీరాములు, ఓంకార్, పల్లపు శంకర్, నాగేంద్ర, ఆనందరెడ్డి పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-మడకశిర



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారులు

మాతా శిశు మరణాల నివారణలో భాగంగా శనివారం పట్టణంలోని ఇందిరా క్రాంతి పథకంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్.నరేష్ ఆధ్వర్యంలో పొగాకు నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిల్కారి మొబైల్ అకాడమీ ప్రోగ్రాం స్టేట్ ఆఫీస్ రీజినల్ ఆఫీసర్ కిల్కారి మొబైల్ అకాడమీ కార్యక్రమం గురించి క్షుణ్ణంగా వివరించారు. డాక్టర్ నరేష్ మాట్లాడు తూ గ్రామస్థాయిలో 'మాతా శిశు సంరక్షణ' కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపించాలన్నారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటున్నామన్నారు. టిడిపి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. కాలనీ వాసులకు దుస్తులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు దండగల మారెప్ప, గంగులప్ప, ఉత్తన్న, గంగరాజు, వెంకటరాముడు, పల్లపు జయచంద్రమోహన్, పుల్లప్ప, పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం చర్యలు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కమిషనర్ బండి శేషన్న తెలిపారు. పట్టణంలోని 30వ వార్డు దుర్గా నగర్‌లో బ్యాంకు లోన్ ద్వారా లక్ష్మీ ఏర్పాటు చేసిన పేపర్ ప్లేట్స్ తయారీ కేంద్రం గదిని శనివారం వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రూపు మెంబరైన లక్ష్మి ఇటీవలే విజయవాడకు వెళ్లి రెండు రోజులు శిక్షణ పొందిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రమాదేవి, టౌన్ మెషిన్ కోఆర్డినేటర్ వెంక టేశు, అనంతలక్ష్మి పట్టణ అధ్యక్షురాలు కాంతమ్మ, ఆర్పీలు, సిఒలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కదిరి టౌన్

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి అధికారులకు సూచించారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిపి తోట అమర్‌నాథ్ రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై మాట్లా డారు. ఎంపిడిఒ అంజనప్ప మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో కదిరి మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు ఆనంద్ నాయక్, బత్తల రామలక్ష్మమ్మ, జడ్పిటిసి రాధాకృష్ణబాయి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ఎక్స్ అఫిషియో సభ్యులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CILVIL JUDGE :PUTTAPARTI
O.S. No. 54/2022

BETWEEN:-
E.Sree Ramulu ...వాది
V/S
S.Charitha
S.Reddy ...ప్రతివాదులు

Summons to the Defendent No:1 & 2

To
1.S.Charitha D/o Late S.Prasad
2.S.Reddy S/o Late S.Prasad
All are Residings of old D.No:1-139, Bypass Road Kadiri at Present Residing at 3-50,and 3-51, Hindu, Upuram Main Road, near Prabhana Chikista Kendram Gouram Street Kadiri, Sri Sathya Sai District.

పై వాది మీపై దావాలోని నగదు మొత్తమును దాబట్టుకొనుటకు పై దావాను కోర్టులో వేసియున్నారు. పై దావాలో కోర్టు వారు మీకు పలుమార్లు దావా సమన్లు మరియు O.S. No.54/2022 తో పంపిననూ మీరు తీసుకొనక కాలయాపణము చేసినారు. కావున పై దావా తేది 24/01/2024 న వాయిదా ఉన్నది. కావున మీరు సదరు వాయిదాకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనంతట దావా మీ పరోక్షముగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

చల్లా రాజగోపాల్,, బి.ఎ.,ఎల్.ఎల్.బి,
చల్లా బిందు, ఎమ్.కామ్.,ఎల్.ఎల్.బి,
న్యాయవాదులు, పుట్టపర్తి, శ్రీ సత్యసాయి జిల్లా.
సెల్:6302132199, 6302309552

యుగపురుషుడు ఎన్టీఆర్

పుట్టపర్తి రూరల్ : ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా శనివారం పెడబల్లి టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బిసిలకు రిజర్వేషన్లు అమలు చేసి వారిలో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయకుమార్, నాయకులు పుల్లప్ప, శ్రీరామ్‌నాయక్, బొమ్మయ్య, బత్తలపల్లి మహేష్, శ్రీనివాసులు, ఆకుల కుళ్లాయప్ప పాల్గొన్నారు.

టిడిపి గుర్తుతో కూడిన జెండా అందజేత

ఓబులదేవరచెరువు : కొండకమర్లకు చెందిన మైనార్టీ కార్యదర్శి గండికోట ఇర్షాద్ టిడిపి యాప్ లో, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా పని చేసినందున పార్టీ సెంట్రల్ ఆఫీస్ నుంచి పార్టీ సింబల్‌తో కూడిన జెండా బహుమతిగా రావడంతో శనివారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అందజేశారు. పల్లె మాట్లాడుతూ పార్టీ కోసం ఇలానే పనిచేస్తూ ముమ్ముందు ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, నాయకులు అంజనప్ప, షానవాజ్, అంజన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

బత్తలపల్లి : గ్రంథాలయాలను ప్రజలు, పాఠకులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ సూచించారు. స్థానిక శాఖా గ్రంథాలయాన్ని శనివారం ఆమె సందర్శించి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్రతి రోజూ గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు, దినపత్రికలను చదవాలని సూచించారు. గ్రంథాలయ సెస్సు గురించి పంచాయతీ అధికారులతో మాట్లాడారు. సెస్సు కట్టించాలని గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరికి సూచించారు.

ముదిగుబ్బ : వార్షిక తనిఖీలో భాగంగా గ్రంథాలయ జిల్లా కార్యదర్శి రమ శనివారం స్థానిక గ్రంథాలయాన్ని సందర్శించి రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. పాఠకులకు నిత్యం అందు బాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మూడే బొజ్జేనాయక్, సిబ్బంది ఖాదర్‌బాషా, పాఠకులు పాల్గొన్నారు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

హిందూపురం : పట్టణంలోని కంచి కామాక్షి కల్యాణ మండపంలో శనివారం జెవిఎస్ ఎడ్యుకేషన్ ట్రస్టు అధ్యక్షులు జెఇ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో బెంగళూరు సప్తగిరి ఆసుపత్రి వైద్యులు అభిషేక్, అధిరాజ్, లిఖిత్‌తో పాటు వైద్య సిబ్బంది 250 మందికి పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. శస్త్ర చికిత్స అవసరం ఉన్న వారికి బెంగళూరు ఆసుపత్రిలో చేస్తామన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నర్సోజీరావు, శివకుమార్, సెల్ పాయింట్ నురుల్లా, ఉమర్ ఫారూఖ్‌ఖాన్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ర్యాలీ

హిందూపురం : ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా పట్టణంలోని సప్తగిరి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శనివారం సేవామందిర్‌లో సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై వివరించి, జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మంజునాథ్, ఎఐ గంగిరెడ్డి, అంధుల పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ కరీం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

రజక మహాసభను విజయవంతం చేయండి

పోస్టర్లను విడుదల చేస్తున్న రజక సంఘం నాయకులు

ప్రజాశక్తి-ఉరవకొండ

అనంతపురంలోని లలిత కళాపరిషత్‌లో ఈనెల28న నిర్వహించనున్న రజక మహాసభను విజయవంతం చేద్దామని రజక సంఘం రాష్ట్ర నాయకులు కంబన్న పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం గుంత కల్లు రోడ్డులోని గంగమ్మ ఆలయంలో తాలూకా నాయకులు రాజశేఖర్ ఆధ్వర్యంలో రజక సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులు సామాజిక, సాంఘిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చదువుతోపాటు ఐకమత్యంతోనే సాధ్యమన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, 50ఏళ్లకు పైబడిన వృత్తిదారులకు పెన్షన్ మంజూరు చేయాలని, రజకులకు రాజకీయ అవకాశం కల్పించాలని, దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలపై చర్చించేందుకు నిర్వహిస్తు న్న మహాసభకు రజక సోదరులందరూ భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకులు నారాయణస్వామి, తాలూకా నాయకులు రాజశేఖర్, శుభకర్, నాగేష్, రంగన్న, కేసన్న, రామాంజనేయులు, ప్రకాష్, శివన్న, రఘు, ఆంజనేయ, సురేష్, వీరేష్, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' విజేతలకు బహుమతులు

క్రీడా కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

పెద్దపప్పూరు : మండల పరిధిలోని స్థానిక జడ్పీహెచ్ పాఠశాలలో ఆడుకుందాం ఆంధ్ర క్రీడాపోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతోపాటు ఆటలు కూడా ముఖ్యమే అన్నారు. ఇందుకోసమే సిఎం జగన్ ఆడుదాం ఆంధ్రా పేరుతో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, ఎంపిడిఒ రామకృష్ణ, సింగిల్‌విండో అధ్యక్షులు అమర్నాథ్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ అమర్నాథ్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ధర్మాపురం సర్పంచి రమేష్‌నాయుడు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని క్రీడాకారులకు ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళు శిల్ప శనివారం క్రీడా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రభుత్వ చేయూతనిస్తోందన్నారు. ఇందులో భాగంగానే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు లావణ్య, శారద, కో ఆప్షన్ సభ్యులు నజీర్, శ్రీనివాసులు, వైసిపి నాయకులు పొరాళు శివ, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు ఇన్‌ఛార్జ్ శ్రీరామిరెడ్డి, నిజాముద్దీన్, కృష్ణమూర్తి, రామాంజనేయులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ఆత్మకూరు : మండల కేంద్రంలోని హైస్కూల్‌లో అబ్బాయి కిడ్నీ కేర్ సెంటర్ ఆసుపత్రి వారు శనివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నేతృత్వంలో సర్పంచి వరలక్ష్మి పొన్నూరప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మండల వ్యాప్తంగా వచ్చిన ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిఖిల్‌బాబు, ఎంబిబిఎస్ కీర్తన, ఐ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు రోషన్, ఫార్మసీ స్పెషలిస్టు శివసాయి, మేనేజర్ మహేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలి

హిందూపురం : పట్టణానికి చెందిన క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, కమిషనర్ ప్రమోద్‌కుమార్ సూచించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం నియోజకవర్గ స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు వారు క్రీడా సామగ్రి అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పలువురు వైసిపిలో చేరిక

ముదిగుబ్బ : మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టిడిపి మాజీ సర్పంచి గంగన్న శనివారం అనుచరులతో కలిసి వైసిపిలో చేరారు. ఆయన మాట్లాడుతూ వైసిపి విధానాలు వచ్చి వైసిపిలో చేరానన్నారు. వారికి ఎమ్మెల్యే కేతిరెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

కాంగ్రెస్ నాయకత్వాన్ని బలపరుద్దాం

పరిగి : కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని బలపరిచే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెటి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఎపిసిసి అధ్యక్షురాలిగా ఎన్నికైన వైఎస్ షర్మిలను ఇడుపుల పాయలో కలిసేందుకు శనివారం ఉదయం కార్యకర్తలతో కలిసి ఆయన బయల్దేరారు. షర్మిల నాయక త్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈశ్వరప్ప, రామాంజనేయులు, భాస్కర్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

సంకల్పానికి అంగవైకల్యం అడ్డుకాదు

చిలమత్తూరు : మనో ధైర్యం ఉంటే దేనినైనా సాధించగలమని ఎంపిడిఒ నరేష్‌క్రిష్ణ అన్నారు. సంకల్పం ఉండాలే కానీ శారీరకంగా అంగవైకల్యం కలిగినా ఆందోళన చెందవద్దన్నారు. కొడికొండ చెక్‌పోస్ట్‌లోని సమర్థనం ట్రస్ట్‌లో శనివారం 39వ బ్యాచ్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెంటర్ హెడ్ వెంకటేశ్వర్లు, శిక్షకులు నరసింహమూర్తి, కవిత, శంకర్, ఎర్రిస్వామి, మహేష్ పాల్గొన్నారు.

జెసి ప్రభాకర్‌రెడ్డికి అడుగడుగునా నీరాజనం

కూలీలతో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

పెద్దవడుగూరు : మండలంలో మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకరరెడ్డి చేపట్టిన యువచైతన్య రథం బస్సుయాత్రకు జనం నీరాజనం పలుకుతున్నారు. ఈమేరకు 4వ రోజు శనివారం చిట్టూరు, కండ్లగూడూరు, దిమ్మగుడి, చిన్నవడుగూరు గ్రామాల్లో బస్సుయాత్ర సాగింది. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు, యువకులతో కలిసి కలివిడిగా మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చిన్నవడుగూరులో మహిళలు అధిక సంఖ్యలో హాజరై హారతులతో ఘనస్వాగతం పలికారు. కొందరు యువతులు చిందులు వేస్తూ జెసిని ఉత్సాహ పరిచారు. వారి ఉత్సాహాన్ని మరింత రెట్టింపు చేసేందుకు ప్రభాకర్‌రెడ్డి కూడా చిందులు వేయడం కనిపించింది.

ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ ఎన్నిక

పెద్దవడుగూరు : ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ ఆధ్వర్యంలో శనివారం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పూల రంగస్వామి, గౌరవాధ్యక్షుడిగా నారమ్మ, ఉపాధ్యక్షులుగా మద్దిలేటమ్మ, ప్రధాన కార్యదర్శిగా బాలకృష్ణతోపాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నారు.

ఉద్యోగోన్నతి పొందిన క్యాషియర్‌కు సన్మానం

ఈశ్వరయ్యను సన్మానిస్తున్న నాయకులు

బ్రహ్మసముద్రం : మండల పరిధిలోని వేపులపర్తి యూనియన్ బ్యాంకులో సబ్ స్టాఫ్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై వెళ్లున్న ఈశ్వరయ్యను స్థానిక సిబ్బంది శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది మాట్లాడుతూ ఈశ్వర్ 2010లో సబ్ స్టాఫ్‌గా విధులు ప్రారంభించి ఎనలేని సేవలు సేవలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ మధు, సబ్ మేనేజర్లు శరత్, రాఘవేంద్ర, రాజు, బ్యాంకు సిబ్బంది రామకృష్ణ, రమేష్, శ్రీకాంత్, ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు చెలిమేపల్లి ఆంజనేయులు, మారెన్న, ములకలేడు ఆంజనేయులు, నాగరాజు, యూసఫ్, మాజీ సర్పంచి హనుమంతప్ప, ఎంపిటిసి రుషప్ప, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా ఉరవకొండ అభివృద్ధి

హైమాక్స్ లైట్లను ప్రారంభిస్తున్న రాయలసీమ యువజన విభాగం ఇన్‌ఛార్జి ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ : రాజకీయాలకు అతీతంగా ఉరవకొండను అభివృద్ధి చేస్తున్నామని రాయలసీమ వైసిపి యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జి వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. పట్టణ శివారులో రాయంపల్లి సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన హైమాక్స్ లైట్లను సర్పంచి లలితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చంద్రమ్మ, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, ఈఓ గౌస్, వార్డు సభ్యులు మల్లికార్జున, వాసుదేవుడు, ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మూర్ఛవ్యాధి శిబిరం

అనంతపురం కలెక్టరేట్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నేడు మూర్ఛవ్యాధి ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు జెవివి నగర కన్వీనర్ రామకృష్ణ, నగర అధ్యక్షుడు రామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టవర్‌క్లాక్ సమీపంలోని జెవివి కార్యాలయంలో నిర్వహించే మూర్ఛవ్యాధి వైద్య శిబిరానికి విజయవాడ నుంచి ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ శివన్నారాయణ హాజరువుతున్నట్లు తెలిపారు.

పలువురికి పరామర్శ

ఆత్మకూరు : గాయపడిన పలువురితోపాటు మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను వైసిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. ఇందులో భాగంగా మండలంలోని వేపచర్ల పంచాయతీ దిగువ తండాకి చెందిన జగన్మోహన్‌నాయక్ మృతి చెందడంతో అనంతపురంలోని ఆస్పత్రికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడిన తలుపూరుకు చెందిన ఎర్రిస్వామియాదవ్‌ను పరామర్శించారు. అదేగ్రామానికి చెందిన వైసిపి నాయకుడు నాగిరెడ్డి భార్య ఆదిలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

జగన్‌ను అంబేద్కర్‌తో పోల్చడం సిగ్గుచేటు

ధర్మవరం టౌన్ : సిఎం జగన్‌ను మంత్రులు అంబేద్కర్‌తో పోల్చడం సిగ్గుచేటని టిడిపి ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశగాళ్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని స్వాగతి స్తున్నామన్నారు. అయితే సిఎం జగన్ దళితులకు ఏ పథకం ద్వారా లబ్ధి చేకూర్చారో, ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఎపిలో భారత రాజ్యాంగం పోయి రాజారెడ్డి రాజ్యాంగం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు మొండి శీన, పోట్లమర్రి ఆనంద్, బడన్నపల్లి ఆది, పోతలయ్య, లక్ష్మీనారాణ, సుబ్రమణ్యం, బద్రీ పాల్గొన్నారు